# ఫ్లయింగ్ ఫాల్కన్

MVS PUBLICATIONS

మధుబాబు



# ఫ్లయింగ్ ఫాల్కన్

(షాడో స్పై థ్రిల్లర్)

రచన:

మధుబాబు

© Author
© Madhu Baabu
This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

*ఫ్లయింగ్ ఫాల్కన్*

"ఖడ్ జావ్! బద్మాష్!! ఖడ్ జావ్!!!" ఖంగుమంటూ వినవచ్చిందొక భీకర కంఠం.

చర్మపు కొరడాలను పట్టుకున్న పాతికమంది దృఢకాయులు చెట్లచాటునుంచి యివతలకు వచ్చారు.

నిశ్శబ్దంగా నడుస్తున్న గఫూర్ - వారిని చూడగానే జాగ్రత్తను గాలికి వదిలి పరుగు అందుకున్నాడు.

"పకడో! బద్మాష్ కో పకడో!!!" అరిచాడొక దృఢకాయుడు.

కుందేటిని చూసిన వేటకుక్కల్లా గఫూర్ వెంటపడ్డారు వారందరూ. వారి చేతికి చిక్కితే ప్రాణాలు దక్కవని గఫూర్ కి తెలుసు. అందుకే ప్రాణాలన్నీ కాళ్ళల్లోకి తెచ్చుకొని శరవేగంగా కాబూల్ నదిపైపు దూసుకుపోయాడు.

అక్కడితో అంతం అవుతుంది పాకిస్థాన్ భూభాగం. నదిని దాటగలిగే ఆఫ్ఘనిస్తాన్ గడ్డమీద అడుగుపెట్టవచ్చు. స్వేచ్ఛాయువులను నిర్భయంగా పీల్చుకోవచ్చు.

చర్మపు కొరడాలను గాలిలో తిప్పుతూ వస్తున్నారు దృఢకాయులు. అడ్డువచ్చిన పొలం గట్లమీది నుంచి ఎగిరి దూకుతూ గఫూర్ ని అనుసరిస్తున్నారు.

కాబూల్ నదిని సమీపించగానే- ఒక్కక్షణం తటపటాయించాడు గఫూర్. సుడులు తిరుగుతూ,శరవేగంతో ప్రవహిస్తున్నదది. దాంట్లో దూకితే అవతలి వడ్డును చేరుకునే దాకా నమ్మకాలు లేవు.

దగ్గిరలోకి వచ్చిన దృడకాయుల్ని చూడగానే గఫూర్ మెదడు ఆలోచించే శక్తిని కోల్పోయింది. వెనుకాముందూ చూడకుండా ఎగిరి నదిలోకి డైవ్ చేశాడు.

నాలుగు బారలు కూడా వేయకముందే వచ్చిపడ్డారు దృఢకాయులందరూ. ఒకడు తన వెంట తెచ్చిన నైలాన్ వలనువిప్పి- నదిమీదికి విసిరేశాడు.

గింగిరాలు తిరుగుతూపోయి గఫూర్ తలమీద పడిందది. చేపపిల్లలను పట్టినట్లు బిగించి పట్టుకొని వడ్డుమీదికి లాగింది. విడిపించుకోవాలని విశ్వప్రయత్నం చేశాడు గఫూర్. అతని ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి.

“ఎక్కడికి బే పోతున్నావ్? మా కళ్ళను కప్పి యీ పరగణా సరిహద్దులను దాటటం అంత తేలిక అనుకున్నావా? కుత్తే! సువ్వర్!” అంటూ పిడికిలి బిగించి గఫూర్ నోటిమీద గుద్దాడొక వ్యక్తి.

పళ్ళు కదిలిపోయాయి. ఉప్పగా నాలుకకు తగిలింది వెచ్చటి రక్తం. బాధతో గఫూర్ కి మతిపోయింది. ఊపిరి తీసుకునే వ్యవధికూడా లేకుండా మరో దెబ్బ కొట్టాడా వ్యక్తి. తూలి క్రింద పడిపోయాడు గఫూర్. లాగిపెట్టి డొక్కల్లో తన్నారు మరో యిద్దరు. కొరడాలు గాలిలో ఝుళిపించి గఫూర్ శరీరంమీద నృత్యం చేయించటం ప్రారంభించారు.

ఓపిక వున్నంతవరకూ ఓర్చుకున్నాడు గఫూర్. ఆ తరువాత కొద్దిసేపు బాధను భరించలేక అరిచి కేకలు పెట్టాడు.

అతను అరిచిన కొద్దీ కొట్టారు ఆ దృఢకాయులు. అరిచే ఓపిక కూడా నశించిపోయేదాకా, స్పృహతప్పి తల వ్రేలాడబడిపోయేదాకా చిత్రహింసలు పెట్టారు.

రబ్బరు బొమ్మలా వ్రేలాడబడిపోయిన అతని శరీరాన్ని కాబూల్ నది ఒడ్డున వున్న పెద్ద యాపిల్ చెట్టుకు వ్రేలాడగట్టి తమ దారిన తాము వెళ్ళిపోయారు.

* * *

“మనిషిని అలా చిత్రహింసలు పెట్టటంకంటె ఒకేసారి ప్రాణాలుతీసి పాతిపెట్టటం మంచిపని అనిపించుకుంటుంది” కాబూల్ నదికి యీవలి వడ్డున వున్న చిన్న వృద్ధ పఠాన్ కామెంట్ చేశాడు జాలిగా నిట్టూరుస్తూ.

అక్కడవున్న పఠాన్ లందరూ అతనితో ఏకీభవిస్తున్నట్లు తలలు వూపారు నిశ్శబ్దంగా. “ఎందుకు అతన్ని అలా హింసిస్తున్నారు?” ఒక మూలగా కూర్చుని పనామా పొగలను రింగులు రింగులుగా పాక పైభాగానికి పంపుతున్న షాడో అడిగాడు - తన ప్రక్కనే కూర్చునివున్న పఠాన్ ని వుద్దేశించి.

తల త్రిప్పి విచిత్రంగా చూశాడు పఠాన్.

ఆరు అడుగుల ఆజానుబాహుడు షాడో. ఆ పఠాన్ ల ముందు పొట్టి గుమ్మడికాయలా కనిపిస్తున్నాడు. వారి పసిమివర్ణపు దేహ కాంతులముందు నల్లగా అగుపిస్తున్నది అతని చామనచాయ శరీరం.

"కాబూల్ నదిని ఆనుకొనివున్న పాకిస్థాన్ పరగణాలన్నీ పురాతన కాలపు జమీందారీ వంశాల అధీనంలో వున్నాయి. తరతరాలుగా ఆభూముల్లో పనిచేస్తున్న పేద రైతులకు వాళ్ళు రాజాధిరాజులు దయతలిచి ఏమైనా యిస్తే...ఆరైతుల కడుపులు నిండుతాయి. ఎదురు తిరిగి ఏమిటి యిది అని అడిగితే- యిదిగో - యిప్పుడు మనం చూసిన సంఘటనే రిపీట్ అవుతుంది."

పాక యజమాని పెద్ద పింగాణీ ప్లేటునిండా పరోటాలతో ప్రవేశించటంతో ఎండ్ అయింది సంభాషణ. పరోటాలను నములుతూ, వంటకాల రుచులను మెచ్చుకోవటంలో మునిగిపోయారు పఠాన్లు అందరూ.

గాలి వీచునప్పుడల్లా గుండ్రంగా తిరుగుతున్నది నది అవతల యాపిల్ చెట్టు కొమ్మలకు వ్రేలాడుతున్న గఫూర్ శరీరం.

నోరు వూరించే సువాసనలు వెదజల్లుతున్న పఠాన్ వంటకాలు షాడోకు రుచించలేదు. నోటిలో వేసుకుంటే కరిగిపోయేటట్లున్న ఆ పరోటాలు అతనికి ఆకలిని కలిగించలేకపోయాయి.

"సమ్ థింగ్ మస్ట్ బి డన్ టు దట్ అన్ ఫార్చ్యునేట్ పర్సన్. ఆ నిర్భాగ్యుడికి సహాయం చెయ్యాలి...ఎలా?"

తీవ్రంగా ఆలోచించటం ప్రారంభించింది అతని అంతరంగం.

చూస్తూండగానే కాబూల్ నది మీద ప్రత్యక్షం అయింది అంధకారం. పాకలో వున్న పఠాన్ లందరూ ఒకరొకరుగా తమ తమ దారులను వెతుక్కోవటం ప్రారంభించారు.

నెమ్మదిగా లేచి బయటకు వచ్చాడు షాడో. అతన్ని చూడగానే పెద్దగా సకిలించి, ముంగాళ్ళతో నేలను గీరింది పాక వెనుక జమ్మిచెట్టు క్రింద నిలబడివున్న రౌడీగుర్రం ఒకటి.

ఆఫ్ఘనిస్థాన్ లో అందమైన పట్టణం అని పేరు పొందిన కైబర్ సిటీ అక్కడికి యాభై మైళ్ళ దూరంలో వున్నది. ఫర్లాంగుకు నాలుగు మలుపులు తిరిగే ఆ కొండదారుల్లో మోటార్ వెహికల్స్ ప్రయాణం చేయలేవు. కాలి నడకన ప్రయాణించాలి. లేదా కొండ గుర్రాలను ఆశ్రయించాలి.

ఆఫ్ఘనిస్థాన్ లో అడుగుపెట్టగానే ఐదు వందల రూపాయలు ఖర్చుపెట్టి ఆ రౌడీగుర్రాన్ని పర్చేజ్ చేశాడు షాడో. అంతవరకూ అతన్ని పదిసార్లు క్రింద పడేసింది. నాలుగుసార్లు వెనుక కాళ్ళతో తన్నింది. ఎనిమిదిసార్లు పళ్ళతో పీకటానికి ప్రయత్నించింది.

ఇప్పుడు- క్రూరమైన ఎర్రటి కళ్ళను గుండ్రంగా తిప్పుతూ, గుర్రుగా చూసిందది షాడోవంక. పసుపుపచ్చని పళ్ళను బయటపెట్టి మీది మీదికి వచ్చింది.

దగ్గిరికి రానిచ్చి, పిడికిలితో చెవుల మధ్య గుద్దాడు షాడో.

"పిచ్చివేషాలు వేస్తే పళ్ళు రాలగొడతాను. బ్లడీ అగ్లీ రాస్కెల్!" అని తిడుతూ మరో గుద్దు వేయటానికి చేతిని పైకి ఎత్తాడు.

మొదటి దెబ్బకే దాని పళ్ళు పచ్చుబడినట్లున్నాయి - తల విదిలిస్తూ వెనక్కి జరిగింది. కళ్ళేలను అందుకొని ముందుకు దారి తీస్తున్న షాడోను అనుసరించింది మరెట్టి గొడవా చేయకుండా.

పాకను వదిలి ఒక ఫర్లాంగు దూరం పోగానే, చెంగున ఎగిరి దాన్ని అధిరోహించాడు షాడో. మడమలతో పిక్కలను తన్ని కాబూల్ నదివైపు మరలించాడు.

నీటిని వాసన చూసి రెండు క్షణాలు తటపటాయించిందా రౌడీ గుర్రం. తల త్రిప్పి షాడోవంక చూసింది ప్రశ్నార్థకంగా.

"దేరీజ్ నో అదర్ వే మై డియర్ అగ్లీ బాస్టర్డ్! మనం నదిని దాటి ఆ నిర్భాగ్యుడికి కొద్దిగా హెల్ప్ చేసి తీరాలి..." కళ్ళెంతో దాని మెడమీద కొడుతూ మృదువుగా అన్నాడు షాడో.

మరో ఆలోచన లేకుండా నీటిలోకి దూకిందది. సుడులు తిరుగుతున్న జల ప్రవాహానికి అందకుండా, శరవేగంగా యీదుతూ పావుగంటలో అవతలి వడ్డును సమీపించింది.

బూటు ప్రక్కన బిగించివున్న డాగర్ ని అందుకున్నాడు షాడో. గట్టుమీదికి ఎక్కగానే, ముందుకు వంగి, గఫూర్ శరీరాన్ని బిగించివున్న త్రాళ్ళను తొలగించి, అతన్ని అశ్వం మీదికి లాక్కున్నాడు.

నీరసంగా కొట్టుకుంటున్నది అతని నాడి. మరో గంటా రెండు గంటల్లో విగతజీవుడయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

చుట్టూ చూసి, రౌడీ అశ్వాన్ని ఒక చిన్న చెట్లతోపులోకి పోనిచ్చాడు షాడో. గఫూర్ ని నేలమీద పడుకోబెట్టి జీనుకు వ్రేలాడుతున్న తన కాన్వాస్ సంచినిఅందుకున్నాడు.

అందులో వున్న బ్రాందీ బాటిల్ ని గఫూర్ పెదిమలకు ఆనించి, బిగుసుకుపోయి వున్న అతని పళ్ళను డాగర్ మొనతో విచ్చ తీశాడు.

రెండు క్షణాల తరువాత గుటక వేశాడు గఫూర్. రెండు గుటకలు పడగానే బ్రాందీ పనిచేయటం ప్రారంభించింది. తెల్లగా పాలిపోయిన అతని ముఖంలో కాస్త కలర్ ప్రవేశించింది. చల్లబడుతున్న అతని శరీరంలోకి కొద్దిగా వ్యాపించింది వేడి.

“నేను...నేను ఎక్కడ వున్నాను?” అంటూ లేచి కూర్చోవటానికి ప్రయత్నించాడు. మట్లాడవద్దని సైగ చేశాడు షాడో. చిరిగి పీలికలైన అతని దుస్తుల్ని డాగర్ తో చించి అవతలికి విసిరేశాడు. బాగ్ లో వున్న టర్కీటవల్ తో గాయాల్ని శుభ్రంగా తుడిచి, బ్రాందీలో ముంచి గాయాలకు అంటించాడు.

తన స్పేర్ దుస్తుల్ని ధరించమని చెప్పి, బాటిల్ లో వున్న బ్రాందీనంతా అతనిచేత త్రాగించాడు.

"సాబ్! మీరెవరో నాకు తెలియదు. నాకు ప్రాణదానం చేయటానికి అల్లా పంపించిన దేవదూత అని భావిస్తున్నాను"

కృతజ్ఞత వుట్టిపడుతున్న కంఠంతో చేతులు జోడిస్తూ అన్నాడు గఫూర్.

అతని కడుపులోకిపోయిన బ్రాందీ తన ప్రభావం చూపించటం ప్రారంభించింది.

"సాబ్! మా పరగణాకు జమీందార్ షహన్ షా. జమీ నిర్వహణా భారాన్నంతా మేనేజర్ కుతుబ్ షా మీద వదిలి రాజధానిలో గుర్రప్పందాలతో కాలం గడుపుతూ వుంటాడు. మాకు రావాల్సిన కూలీలో సగభాగం తను స్వాహా చేస్తుంటాడు యీ కుతుబ్ షా. నిన్న తెగించి న్యాయం అడిగాను. తన అనుచరులకు చూపించి ఆజ్ఞలు జారీ చేశాడు. వారి చేతికి చిక్కకుండా పారిపోదామని ప్రయత్నించి పట్టుబడిపోయాను." తన కథను వివరిస్తూ ఒక లావాటి చెట్టుకొమ్మను విరిచి చేతపట్టుకున్నాడు గఫూర్.

"దెబ్బకు దెబ్బ కొట్టకపోతే యిక లాభంలేదు సాబ్. యీ కుతుబ్ షా అంతు చూడకపోతే మా పేద ప్రజలకు విముక్తి లభించదు." ఆశ్చర్యంగా చూస్తున్న షాడోతో అన్నాడు ఆవేశంగా.

అతనిచేత బ్రాందీ త్రాగించటం ఎంత పెద్ద తప్పు అయిందో క్షణంలో షాడో హృదయానికి అవగతమయింది.

పోతున్న ప్రాణాలను పోకుండా నిలబెట్టటంతో ఆగలేదది. అతనిలో నిద్రాణమైవున్న కక్షను పైకి లాగింది.

"తొందరపడకు గఫూర్! కొంచెం నిదానంగా ఆలోచించి చూడు...ఈ పరిస్థితిలో నువ్వు యిలా ఆవేశపడటం మంచిదికాదు." నచ్చచెప్పటానికి ప్రయత్నించాడు.

బ్రాందీ మత్తు పూర్తిగా ఆవరించుకున్నది గఫూర్ అంతరంగాన్ని. షాడో మాటలకు సమాధానం కూడా యివ్వకుండా వికటంగా నవ్వి పొలం గట్ల మీద పరుగులు ప్రారంభించాడు.

“చేసిన ఘనకార్యం చాలు. ఇక నువ్వు వెనుతిరిగి నీ దోవన నువ్వు పోవచ్చు. ఇక్కడి తకరారుల్లో తల దూర్చటం మంచిదికాదు...” అంటూ హెచ్చరించటం ప్రారంభించింది షాడో అంతరాత్మ.

గఫూర్ ఏం చేయబోతున్నాడో చూడాలన్న కోరిక షాడో హృదయంలో అడుగుపెట్టింది అతి నెమ్మదిగా.

అప్రయత్నంగా అశ్వాన్ని అధిరోహించి, గఫూర్ వెళ్ళిన దిశకు పరుగులు తీయించాడు. అంతరాత్మ చేస్తున్న హెచ్చరికను పెడచెవిన పెట్టి.

## 2

సుష్టుగా భోజనంచేసి మెత్తటి పరుపులమీద మేను వాల్చాడు కుతుబ్ షా. తెరిచివున్న కిటికీలో నుంచి చల్లటి గాలి తెరలు లోనికి దూసుకువచ్చి దేహాన్ని పులకరింపచేశాయి.

తృప్తిగా నిట్టూరుస్తూ కనులు మూసుకున్నాడు. తన యజమాని షహన్ షా సంపాదించిన కోట్లకు ఏకైక వారసురాలు అయేషాను గురించి కలలు కంటూ నిద్రకు వుపక్రమించాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=262